క్లుప్తంగా

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


కేళవలసలో ప్రచారం చేస్తున్న కృష్ణ చైతన్య

సారవకోట: మండలంలోని కేళవలస, సత్రాం పంచాయతీల్లో శనివారం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ తరుపున పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడులు కేళవలస, పద్మాపురం, సత్రాం, గొల్లపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వారితో పాటు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్‌లు కొండాల బాబూరావు, ఇప్పె షణ్ముఖరావు, సాధు సతీష్, పార్టీ నాయకులు వరుదు దేవీ ప్రసాద్, రావాడ భాస్కరరావు, రెడ్డి పాపయ్య, రెడ్డి తులసీ, తంగి రమణ, యాళ్ల శ్యామసుందర రావు, పొన్నాన మోహనరావు, వెలమల సింహాచలం, నిక్కు రాజశేఖర్, గేదెల కాంత్రి, శరత్, రొక్కం శ్రీనివాసరావు, మెండ రామకృష్ణ తదితరులున్నారు.

ఎన్నికల ప్రచారంలో నైట్ వాచ్‌మెన్


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రసన్న

నరసన్నపేట: ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నరసన్నపేట సర్కిల్ వైన్ షాపుల నైట్ వాచ్‌మెన్ ప్రసన్న పూచి టీడీపీ అభ్యర్థి తరుపున ప్రచారంలో పాల్గొనడంపై అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరతున్నారు.

మే 18 నుంచి బ్రహ్మోత్సవాలు

నరసన్నపేట: స్థానిక వెంకటేశ్వరాలయం బ్రహ్మోత్సవాలు మే నెల 18 నుంచి 27 తేదీల మధ్య నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు పాట్నూరు వీరభద్రస్వామి, కృష్ణప్రసాద్ తెలిపారు. శనివారం ఈ మేరకు ఆహ్వానపత్రాలు, గోడపత్రికలు, కరపత్రాలను ఆలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి మాట్లాడుతూ 18న సాయంత్రం నాలుగు గంటల నుంచి కార్యక్రమాలు మొదలవుతాయని అన్నారు. 19న హంస వాహన సేవ, తిరుచ్చీ సేవ, ధ్వజారోహనం, ఎదుర్కోలు ఉత్సవం అనంతరం వార్షిక కల్యాణం ఉంటుందన్నారు. 25న స్వామి వారి శాంతి కల్యాణం, 26న సత్యవరాగ్రహ వేదపండితులతో సదస్యోత్సవం, పండిత సత్కారం, 27న మహాపూర్ణాహుతి, . ధ్వజావరోహనం, 28న పుష్ప యాగం నిర్వహిస్తామని తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేటలో కంబకాయ కూడలి వద్ద ఆక్రమణలను అధికారులు శనివారం తొలగించారు. స్థానిక వ్యాపారులతో ఒక అంగీకారానికి వచ్చిన తర్వాత ఆక్రమణలు తీసివేశారు. మరోవైపు ప్రభుత్వ స్థలంలో ఉన్న భవనాలపై కోర్టులో కేసు ఉన్నందున ఒక వైపే ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలంలో రోడ్డు వెడల్పు చేయనున్నట్లు ఏఈ రాజశేఖర్ తెలిపారు. కంబకాయ కూడలి వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

పాతపట్నం: పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు నివగాం విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో గ్రామాలకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టెక్కలి ట్రాన్స్‌కో(ఆపరేషన్) ఏఈ జి.శంకరరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యుత్ మరమ్మతులు చేపడుతుండడంతో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు గమనించాలని కోరారు.

'సీఎం జగన్‌తోనే అభివృద్ధి'

హిరమండలం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్‌లు అన్నారు. మండలంలోని కొండరాగోలు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.చిన్నయ్య, ఉప సర్పంచ్ వి.బాలరాజు, ఎంపీటీసీ సభ్యులు వి.చిన్నారావు, అల్లు కృష్ణారావు, నక్క ఆనందరావు, బి.మురళీ, చల్లా పూర్ణ పాల్గొన్నారు.

'అబద్ధపు హామీలు ఇవ్వరు'

మెళియాపుట్టి: ఎన్నికల్లో విజయం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అబద్ధపు హామీలు ఇవ్వరని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని బాణాపురం సచివాలయం పరిధిలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇచ్చిన మాటను నెరవేర్చే వ్యక్తి జగన్ అన్నారు. కార్యక్రమంలో జయమునిరావు, నిక్కల బాబూరావు, తాళబత్తుల ప్రసాదరావు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కరణం శశిభూషణ్‌రావు, యంగళరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం


కొర్లకోటలో ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- కొర్లకోటలో ఎన్నికల ప్రచారం

ఆమదాలవలస రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొర్లకోట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందించిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో రాజకీయాలకు అతీతంగా ప్రతీ కుటుంబానికి అర్హతే ప్రమాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి వద్దకే అందించినట్లు తెలిపారు. గ్రామంలోనే ప్రజలకు నిరంతరం సేవలు అందజేయాలనే భావనతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వంలో లబ్ధి పొందని కుటుంబం ఒక్కటి కూడా ఉండదని, అవినీతిరహిత పరిపాలన సాగించిన ప్రభుత్వానికి మరలా పట్టం కట్టాలని కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్ల పరిపాలనలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో మరలా మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ నాయకులు వస్తారని, అటువంటి వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. జన్మభూమి కమిటీలతో ప్రజల సంక్షేమాన్ని దూరం చేసిన టీడీపీకి, ఇంటి వద్దకే సంక్షేమం అందిస్తున్న వైఎస్సార్‌సీపీకి మధ్య తేడాను గుర్తించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, డైరెక్టర్ తిర్లంగి రామారావు, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మాజీ సర్పంచ్ సువ్వారి నేతాజీ, సచివాలయ కన్వీనర్ తమ్మినేని రామారావు, గురుగుబెల్లి ధర్మారావు, పార్టీ నాయకులు ఎన్ని రామచంద్రరావు, కూటికుప్పల సన్యాసిరావు, బెండి గాంధీ, గొంటి కృష్ణ, బెండి జయరాం, తాండ్ర ధనుంజయరావు, గురుగుబెల్లి చలపతిరావు, సువ్వారి ఢిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కృష్ణదాస్ తదితరులు

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపు

జలుమూరు: రాష్ట్రంలోని సంక్షేమ పాలనకు ప్రజలంతా మద్దతు ఇచ్చి, మరోసారి వైఎస్సార్‌సీపీ విజయానికి తోడ్పాడాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కోరారు. మండలంలోని శ్రీముఖలింగం పంచాయతీలో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరిట అందించడంతో, మహిళలంతా జగన్‌కు జేజేలు పలుకుతున్నారన్నారు. పేదలకు మేలు చేస్తున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలని కోరారు. బీసీ జోనల్ ఇన్‌చార్జ్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ కూటమిగా వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులను గట్టిగా ప్రశ్నించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామలరావు, పి.రాజప్పల నాయుడు, ఎంపీటీసీ కె.హరిప్రసాద్, నాయకులు శ్రీముఖలింగం ఆలయ చైర్మన్ బీవీ రమణ, లాడి రమేష్, గుప్తా దేశల కృష్ణ, సర్పంచ్ సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బుక్కా లక్ష్మణరావు, బగ్గు గౌతమ్ కుమార్, మండల సలహాదారు పైడి విఠలరావు, ధర్మాన జగన్, వెలమల అసిరి నాయుడు, మెండ కృష్ణ, పంచిరెడ్డి రాజారావు, కోన దామోదరరావు, పి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ రథ సారథి సీఎం జగన్'


ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ

ఎల్.ఎన్.పేట: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన రథ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు రెడ్డి ఓం శ్రీకృష్ణ అన్నారు. మండలంలోని బొత్తడసింగి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులకు శనివారం అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత అనేక కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని పేర్కొన్నారు. రైతులు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. అనంతరం కరకవలస గ్రామంలో జరిగిన శ్రీకోట దుర్గమ్మ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు కొల్ల కృష్ణ, పార్టీ నాయకులు శిమ్మ సాంబశివరావు, ఈగల చిన్నారావు, లోచర్ల మల్లేశ్వరావు, రెడ్డి సీతారాం, కింతలి చిరంజీవి, తలసముద్రం శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు మార్చాలి

- సర్వసభ్య సమావేశంలో సభ్యుల విన్నపం


సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ సావిత్రమ్మ తదితరులు

పాతపట్నం: మండలంలోని పలు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్నటువంటి పాత విద్యుత్ స్తంభాలను మార్చాలని పలువురు సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ దొర సావిత్రమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చంగుడి, సీతారాంపల్లితో పాటు పలు గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలు శిథిలవస్థలో ఉన్నాయని, విద్యుత్ వైర్లు ఇంటిపై వెళ్తుండడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఎంపీటీసీ సభ్యులు పడాల లక్ష్మణరావు, అప్పోలు తెలియజేశారు. దీంతో త్వరలో విద్యుత్ స్తంభాలు మార్చడానికి ప్రతిపాదనలు పంపించి, వెంటనే మార్చే ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ సబ్ ఇంజినీర్ రవికుమార్ హామీ ఇచ్చారు. అలాగే వేసవి రావడంతో బోర్ల మరమ్మతులు చేయాలని కోరగా, ఎంపీడీవో కె.రామకృష్ణరాజు మాట్లాడుతూ గ్రామాల్లో బోర్లు పాడైతే వెంటనే మండల కార్యాలయానికి ఫోన్‌చేస్తే మెకానిక్‌లను పంపిస్తామని వెల్లడించారు. బోర్ల మెటీరియల్ సైతం కార్యాలయంలో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల్లో హార్టీకల్చర్ అధికారులు జీడి, మామిడి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు లింగాల ఉషారాణి కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, ఎంఈవో బి.శ్రీధర్, ఏపీఎం మనోరత్నం, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

'అత్యధిక మెజారిటీతో గెలిపించాలి'


వృద్ధురాలికి అభివాదం తెలుపుతున్న చిరంజీవినాగ్

బూర్జ: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా స్పీకర్ తమ్మినేని సీతారాంను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ కోరారు. మండలంలోని పాలవలస పంచాయతీ పి.రామన్నపేట, పాలవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. మండల నాయకులతో కలిసి ప్రతీ ఇంటికీ వెళ్లి ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ విజయానికి తోడ్పాటు అందించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, మండల వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, మాజీ ఏఎంసీ చైర్మన్, మండల కన్వీనర్ల కో–ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, సర్పంచ్ జల్లు అంబుజాక్షి, నాయకులు మామిడి శ్రీనివాసరావు, కరణం అనిల్ కుమార్, జడ్డు మహేష్, ఏగు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమం కొనసాగాలంటే జగన్ గెలవాలి'


గిరిజనులతో మాట్లాడుతున్న రమేష్ తదితరులు

కొత్తూరు: అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగన్ గెలవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కలమట రమేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ గార రాజులు నాయుడులు అన్నారు. మండలంలోని బంకిగూడ సమీపంలో ఉన్న తోటలో గిరిజనులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఐదేళ్లలో గిరిజనులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. గిరిజనులు సాగు చేస్తున్న అటవీ భూములు, రెవెన్యూ భూములకు పట్టాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన గ్రామాల్లో రోడ్లు అభివృద్ధి చేసిన విషయాలను గుర్తు చేశారు. కార్యక్రమములో వైఎస్సార్‌సీపీ గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పీవోలదే కీలక పాత్ర


అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ జిలానీ సమూన్

- కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ఆమదాలవలస రూరల్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ జరిగే సమయంలో పీవోలదే కీలకపాత్ర ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్ అన్నారు. మండలంలో కొర్లకోట గ్రామం సమీపంలోని ఒక ప్రైవేట్ కల్యాణ మండపంలో ఎన్నికల విధులపై అధికారులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎక్కడా తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంలు, వీవీ ప్యాట్ల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రం వద్ద సంబంధిత పీవోకు పూర్తి అధికారులు ఉంటాయని స్పష్టం చేశారు. రీ పోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమర్థవంతంగా పోలింగ్ ప్రక్రియకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌వో, జాయింట్ కలెక్టర్ నవీన్, ఏఆర్‌వో, తహసీల్దార్ వేణుగోపాల్, ఎలెక్షన్ డీటీ మురళీధర్ నాయక్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవోలదే కీలక పాత్ర అని జాయింట్ కలెక్టర్ మల్లారపు నవీన్ అన్నారు. పాతపట్నం బ్రహ్మణవీధి కూడలిలో ఉన్న కేఎస్ఎం ప్లాజాలో ఎన్నికల విధులపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్వో ఎం.అప్పారావు, ఏఆర్వో వై.ఎ స్.వి.వి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల్లో నిఘా పెంచాలి


ఆటోలు తనిఖీ చేస్తున్న ఎస్ఈబీ ఏఈఎస్ బేగం

పాతపట్నం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అంతరాష్ట్ర సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా పెంచాలని ఎస్ఈబీ పలాస అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరిటెండెంట్ ఎ.బేగం సూచించారు. పాతపట్నం సరిహద్దులో ఉన్న అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద శనివారం ఆకస్మికంగా వాహన తనిఖీలు చేశారు. ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర సరిహద్దులో మద్యం, డబ్బు అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాతపట్నం మండలం ప్రహరాజపాలేంలో ఉన్న ఎస్ఈబీ కార్యాలయంలో వివిధ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న మద్యం సీసాలను కార్యాలయం బయట ధ్వంసం చేయించారు. ఎస్ఈబీ పలాస సీఐ రామచంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోండి


పెద్దపేట వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నరసన్నపేట: ఓటర్లు తమ ఓటుహక్కును విధిగా వినియోగించుకోవాలని నరసన్నపేట ఆర్ఐ లోకేష్ సూచించారు. స్థానిక మేజర్ పంచాయతీ నరసన్నపేటలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ తక్కువగా ఉన్న కేంద్రాల వద్ద ఓటుహక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. పెద్దపేట, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జగన్నాథపురం తదితర చోట్ల ఓటర్లుకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టారు.

నిర్భయంగా ఓటువేయాలి

సరుబుజ్జిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలని వెలుగు అధికారులు కోరారు. మండలంలోని తురకపేట, వ్యాసులపేట, ఎంఎస్‌పురం గ్రామాల్లో ఓటు వినియోగంపై వెలుగు సంఘాల సభ్యులతో శనివారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కును డబ్బు, మద్యానికి దుర్వినియోగం చేయవద్దని కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, సీసీలు పాల్గొన్నారు.

నేతన్నల సంక్షేమానికి సీఎం జగన్ కృషి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి


పాతపట్నం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: వైఎస్సార్‌సీపీ హయాంలో నేతన్నల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేశారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని పెద్ద దేవాంగుల వీధి, కొత్త దేవాంగుల వీధుల్లో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత కార్మికులను ఆదుకున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చేనేతలను గాలికొదిలేసి అనేక మంది ఆత్మహత్యలకు కారణమైందని విమర్శించారు. చేనేత కుటుంబాలకు తానున్నానంటూ సీఎం జగన్ ఆదుకున్నారన్నారు. ఏటా రూ.24 వేలు అందించి వారి అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఇచ్చినమాట ప్రకారం అన్ని పథకాలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన మనసున్న ముఖ్యమంత్రి జగనన్నే అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగిరేలా ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కె.అర్జునుడు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, కార్యదర్శి జి.రాము, పార్టీ నాయకులు నూలు బుజ్జి, పనుకు మోహన్, నేతాజీ, ధనుంజరావు, రాజు, చిట్టయ్య, సుధా, త్రినాథరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకుడు, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరావుతో కలిసి బూత్ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిస్థితుల గురించి వాకబు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ పేదల బతుకులు మారాలంటే మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి శ్రావణ్ కుమార్, ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు,ఏఎంసీ చైర్మన్ అర్జునుడు, నందిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు కుర్మాన బాలకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ప్రదీప్, మండల సచివాలయ కన్వీనర్ వై.సూర్యం, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అప్పన్న, జిల్లా వీవర్స్ అధ్యక్షుడు మంచు చంద్రయ్య, ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, నాయకులు పనుకు మోహన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.